## ఓటరు లిస్ట్‌పై సమావేశం



రాజకీయ నాయకులతో మాట్లాడుతున్న ఏఆర్ఓ మహ్మద్ యూసుఫ్

మెహిదీపట్నం, అక్టోబర్ 4 : జీహెచ్ఎంసీ సర్కిల్ -13 డీసీ కార్యాలయంలో బుధవారం ఏఆర్ఓ మహ్మద్ యూసుఫ్ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. కార్వాన్ నియోజకవర్గంలోని ఓటర్ల వివరాలపై చర్చించారు. ఓటరు లిస్ట్ ఫైనల్ అయ్యిందని, దీనిని రాజకీయ పార్టీల వారికి త్వరలోనే అందచేస్తామని తెలిపారు. మొత్తం ఓటర్ల సంఖ్య 3,53, 833 అని, దీనిలో పురుషులు 1,81,799, మహిళలు 1, 72,027 మంది ఉన్నారని ఈ సమావేశంలో వివరించారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు సత్యనారాయణ, కృష్ణదాస్, ఎంఐఎం నాయకులు, బీజేపీ నాయకులు జెన్న సుధాకర్ పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటే ఆయుధం



ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పిస్తున్న నోడల్ అధికారులు శ్రీనివాస్‌రెడ్డి , రాంచంద్రరెడ్డి

చార్మినార్, అక్టోబర్ 4 : ప్రజాస్వామ్యంలో ఓటే ఆయుధం అని, రాజ్యాంగం అందించిన హక్కును సద్వినియోగం చేసుకోవాలని చార్మినార్, మలక్‌పేట్ నియోజకవర్గాల నోడల్ అధికారులు శ్రీనివాస్‌రెడ్డి , రాంచంద్రరెడ్డి తెలిపారు. బుధవారం సిటీ కాలేజీలో విద్యార్థులకు ఓటు హక్కుపై అధికారులు అవగాహన కల్పించారు. నోడల్ అధికారులు మాట్లాడుతూ.. 18 ఏండ్లు నిండిన వారికి ఓటు హక్కు వినియోగ అవకాశం కల్పించిందన్నారు. ఎలక్షన్ కమిషన్ ఆధునిక సాంకేతికతను వినియోగించుకుంటూ స్కానర్, మొబైల్ యాప్‌ల ద్వారా ఓటు నమోదు చేసుకునే అవకాశం కల్పించిందన్నారు. వైస్ ప్రిన్సిపాల్ ఐజాజ్ సుల్తానా మాట్లాడుతూ.. ఓటు హక్కుతో ప్రభుత్వాలను ఎన్నుకునే అవకాశం కలుగుతుందన్నారు. అలాంటి అవకాశాలను ప్రలోభాలకు గురికాకుండా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రత్నప్రభాకర్, భాస్కర్, లతారాణి, శాంతి తిరుపతి,ఝునీన్సిరాణి, జయ కాగడ, రవికుమార్ పాల్గొన్నారు.

## కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లు పంపిణీ



ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సీఎం కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లను బుధవారం గోల్కొండ ఒవైసీ క్రీడామైదానంలో కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్, డీసీ మహ్మద్ యూసుఫ్, నానల్‌నగర్ కార్పొరేటర్ నసీరుద్దీన్‌లతో కలిసి అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులకు క్రీడల్లో ఉత్తమ శిక్షణను అందించడానికి అధికారులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో పోటీలను నిర్వహించాలని సూచించారు. **- మెహిదీపట్నం, అక్టోబర్ 4**

## సదరం క్యాంప్ ప్రారంభం



నాంపల్లి నియోజకవర్గం, మల్లేపల్లి డివిజన్‌లోని నాంపల్లి ఏరియా దవాఖానలో బుధవారం ఎమ్మెల్యే జాఫర్‌హుస్సేన్ మెరాజ్ సదరం క్యాంప్ ప్రారంభించారు. దివ్యాంగుల కోసం నిర్వహించే సదరం క్యాంప్‌లో సర్టిఫికెట్లను అందించడంలో వైద్యాధికారులు సత్వర చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ సునీత, ఎంఐఎం కార్పొరేటర్ల ప్రతినిధులు జాఫర్‌ఖాన్, ఆరిఫ్ రిజ్వాన్ పాల్గొన్నారు. **- మెహిదీపట్నం, అక్టోబర్ 4**

## బస్తీల్లో నిలిచిన మురికి నీరు తొలగింపు



నాంపల్లి నియోజకవర్గం మల్లేపల్లి డివిజన్ అఫ్జల్‌సాగర్, సీతారాంబాగ్‌లో ఇండ్ల మధ్యలో నిలిచిన డ్రైనేజీ నీటిని ఇంజనీరింగ్ అధికారులు బుధవారం తొలగించారు. సీతారాంబాగ్‌లో డ్రైనేజీ నీరు నిలిచి ప్రజలు ఇండ్లలో నుంచి బయటకు రాలేని పరిస్థితి నెలకొన్నది. స్థానికులు ఉన్నతాధికారులు , నాంపల్లి ఎమ్మెల్యే జాఫర్‌హుస్సేన్ మెరాజ్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే తక్షణం చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆయన ఆదేశాలతో సర్కిల్ -12 డిప్యూటీ కమిషనర్ అంజనేయులు రంగంలోకి దిగి మోటారు బోర్లు పెట్టి నీటి తీసివేయించారు. పనులను ఎంఐఎం కార్పొరేటర్ ప్రతినిధి జాఫర్‌ఖాన్ పరిశీలించారు. **- మెహిదీపట్నం, అక్టోబర్ 4**


**PUBLIC NOTICE**

It is here by informed that my client, **Mr. Mohd Manoor Ahmed** is intending to purchase the property being House bearing Municipal No. 8-1-398/B/5/1-B (Corresponding to old No. 8-1-398/B/1), consisting of Ground Floor, First Floor, Second Floor , admeasuring 150 Sq.Yds., Situated at IAS Colony, Hakimpet, Tolichowki, Hyderabad from Mrs. Naaz Fatima who is the present owner and has purchased the same from Mr. Mohd Anwar Hussain and five others who claimed to be the owners of the said property by virtue of being the only legal heirs of Late Mrs. Amtul Jameel.

Late Mrs. Amtul Jameel was originally the owner of the said property vide Registered Sale Deed bearing Doc. No: 2795 of 2001, Dated 20-08-2001, later she has expired intestate on 07-09-2015 leaving behind the above mentioned persons as her legal heirs.

Further, my client intends to purchase the property by availing a loan from **DCB Bank Ltd.**

hence if any person/s or institution is having any valid objections, interest, right or title over the property mentioned herein above, they may contact the undersigned with all the relevant supporting documents within a period of 10 days from the date of this issue of notice; failing which my client **Mr. Mohd Manoor Ahmed** will proceed with the transactions and objections if any; received thereafter will not be considered.

Sd/- **SRIRAM REGANI,** Advocate
Flat # 307, MNK Vittal Central Court, New Bhoiguda,
Secunderabad-500 003, **Cell: 9849781090,**
Email:K3r.advocate@gmail.com



**IN THE COURT OF THE HON'BLE IX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT : HYDERABAD**
**O.S. No. 4283 OF 2023**

**BETWEEN:**

1. Smt. Pabbathy Damaris, W/o. Pabbathy Samuel Suresh, Aged about 60 years, Occ: Housewife,
2. Pabbathy Cherith Catherene, D/o. Pabbathy Samuel Suresh, Aged about 27 years, Occ: Pvt. Employee,

Plaintiff No. 2 Rep. by her Power of Attorney Holder Plaintiff No. 1.
Plaintiff No. 1 and 2 permanent R/o. H.No. 9-4-84/92, Kakatiya Nagar, Nanal Nagar, Golconda, Hyderabad. ...Plaintiffs

And

1. The State of Telangana, Represented by the District Collector, Hyderabad District.
2. The Tahsildar/Mandal Revenue Officer, Golconda Mandal, Hyderabad District.
3. ALL CONCERNED.
4. B.J.S. Sundaraiah, S/o. B. Adam, Aged about 63 years, Occ: Pvt. Employee, R/o. H.No. 12-14-18, Flat No. 102, Pragathi Apartments, Post Office Buildings, Lalapet, Secunderabad. ...Defendants

To
ALL CONCERNED.

**NOTICE**

The above named Plaintiffs have filed the above Suit to declare the plaintiffs as Legal Heirs of deceased Pabbathy Samuel Suresh. The said case stands posted to 31-10-2023 at 10.30 A.M. If anybody has got any objection for grant of the above relief in favour of the said Plaintiffs, they may file their objections before the Hon'ble IX Junior Civil Judge, City Civil Court, Hyderabad on the said date. Otherwise, the matter will be heard and decided as per the Procedure.

//By Order//
Sd/- **Sri M.V. RAJ KUMAR GABRIEL,**
Advocate for the Petitioner
H.No. 63/B, Bansilalpet,
Secunderabad-3, **9849165764.**


## సమస్యలు పరిష్కరిస్తున్నాం

మెహిదీపట్నం, అక్టోబర్ 4 : ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్నామని నాంపల్లి ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మెరాజ్ అన్నారు. బుధవారం నియోజకవర్గంలోని పలు డివిజన్ల ప్రజలు ఎమ్మెల్యేను కలిసి తమ సమస్యలను విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత శాఖల అధికారులతో చ ర్చించి సకాలంలో పనులు అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు.

## రోడ్లకు మరమ్మతులు



కార్వాన్ నియోజకవర్గం నానల్‌నగర్ డివిజన్ సాలార్జంగ్ కాలనీలో రోడ్ల గుంతలకు అధికారులు బుధవారం మరమ్మతులు చేశారు. పనులను కార్పొరేటర్ నసీరుద్దీన్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహబూబ్ అలీతో కలిసి పరిశీలించారు. **- మెహిదీపట్నం, అక్టోబర్ 4**

## మరమ్మతుల కారణంగా..

మెహిదీపట్నం, అక్టోబర్ 4 : విద్యుత్ లైన్లలో మరమ్మతుల కారణంగా ఆసిఫ్‌నగర్ సబ్‌డివిజన్ పరిధిలోని 11 కేవీ అల్లూరి సీతారామరాజు నగర్ ఫీడర్ బాలాజీనగర్, సత్యనారాయణ నగర్, క్రిస్టల్ గార్డెన్, గుడిమల్కాపూర్, హీరానగర్, సాయి నగర్, పవన్ గార్డెన్, కె.ఆర్.కె.ఎం. గార్డెన్, శివబాగ్, మహేశ్ నగర్, రూఫ్‌గార్డెన్, 11 కేవీ ఆలపాటి నగర్ ఫీడర్ దిల్‌షాద్ నగర్, అయోధ్య నగర్, ఎస్‌బీఐ కాలనీ, అరవింద్ కంటి ఆస్పత్రి, సంతోష్‌నగర్ ,మిలన్ గార్డెన్ ప్రాంతాల్లో గురువారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు,11 కేవీ గొల్లబస్తీ ఫీడర్ గుడిమల్కాపూర్, వీబీజీ గార్డెన్, నవోదయ కాలనీ, సాబేర్‌నగర్, గొల్లబస్తీ,11 కేవీ జీహెచ్ఎంసీ పార్కు ఫీడర్ ఎస్‌బీఐ కాలనీ, ప్రియా కాలనీ, హీరానగర్, మహేశ్ నగర్, చైతన్య కాలేజ్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మెహిదీపట్నం సీబీడీ ఏడీ ఓ ప్రకటనలో తెలిపారు.

# ప్రభుత్వం కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టింది



మలక్‌పేట పల్టన్‌లో మహిళలకు బతుకమ్మ చీరలను అందజేస్తున్న ఎమ్మెల్యే అహ్మద్ బలాల

సైదాబాద్, అక్టోబర్ 4 : ప్రభుత్వం దసరా, బతుకమ్మ ఉత్సవాలను పురస్కరించుకుని మహిళలందరికీ చీరలను ఉచితంగా అందజేస్తుందని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు. బుధవారం జీహెచ్ఎంసీ మలక్‌పేట యూడీసీ విభాగం ఆధ్వర్యంలో అక్బర్‌బాగ్ డివిజన్ పరిధిలోని మలక్‌పేట పల్టన్ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని బతుకమ్మ చీరల అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బతుకమ్మ ఉత్సవాలు, దసరా పండుగను మహిళలందరూ సంతోషంగా జరుపుకోవటానికి ప్రభుత్వం బతుకమ్మ చీరలను అందజేస్తుందన్నారు. 18 ఏండ్లు నిండిన మహిళలందరికీ రేషన్ కార్డులో పేరు కలిగి ఉన్న వారందరికీ, అనేక రంగుల్లో ఆకర్షణీయమైన అందమైన నాణ్యత కలిగిన చీరలను అందజేయటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ మలక్‌పేట యూడీసీ విభాగం ప్రాజెక్టు అధికారి యుగంధర్, సీవో రవి, స్థానికులు లు పాల్గొన్నారు.

మలక్‌పేట, అక్టోబర్ 4 : పండుగలను సంతోషంగా జరుపుకోవాని సీఎం కేసీఆర్ అన్నివర్గాల పండుగలను అధికారికంగా నిర్వహిస్తూ కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారని మూసారాంబాగ్ కార్పొరేటర్ బి.భాగ్యలక్ష్మిమధుసూదన్ రెడ్డి అన్నారు. బతుకమ్మ పండుగకు చీరలను పంపిణీచేయటం సంతోషంగా ఉందన్నారు. బుధవారం శ్రీపురం కాలనీ కమ్యూనిటీ హాల్లో మహిళలకు కార్పొరేటర్ బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో యూసీడీ మలక్‌పేట ఇన్‌చార్జి రామకృష్ణ, సిబ్బంది ఆండాలు, పద్మ, సంధ్య, శ్రీ పురం కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు గుండవరం వేణుగోపాల్‌రావు, కొండారెడ్డి, కృష్ణ, సంతోష్, కిరణ్, గుండవరం పద్మ పాల్గొన్నారు.


**IN THE COURT OF THE HON'BLE XXV ADDL CHIEF JUDGE AT: HYDERABAD**
**OS.NO. 434 OF 2023**

Between:
Sri Noel Thomas Godfrey … Plaintiff
AND
1. The Thashildar, Nampally,Hyderabad
2. All Concerned … Defendants

To,
All Concerned

Please take notice that the above-named plaintiff herein has filed the present suit to declare him as the only legal heir of his younger sister Late Ms Adella Godfrey alias Della Godfrey who died intestate on 23-04-2019, as such the Hon'ble Court was pleased to issue notice to all the general public at large and all concerned,by way of paper publication and posted the matter on 19-10-2023 for any of the person/s or parties interested to appear on the said date either in person or through counsel before the Hon'ble Court at 10:30 a.m., failing which the matter will be adjudicated on merits.

//By Order of the Court//
**Sd/- Joseph David** (TS/1846/2006)
**B.S.Aiswarya**
**Advocates & Associates**
Office at # 37-113, Plot No.159,
Anusree Residency, Flat No.201& 202,
Street No.4, Sree Colony, Neredmet - 500056,
Medchal-Malkajgiri District, Telangana
e-mail: jd9.legal@gmail.com
Phone: 93930-61119



**IN THE COURT OF PRL. SENIOR CIVIL JUDGE:-CUM-ASSISTANT SESSIONS JUDGE : MEDCHAL MALAKJGIRI DISTRICT : AT: MEDCHAL**
**O.S.No. 228 of 2016**

Between: Smt.Shetty Shakunthala .... Plaintiff
AND
1. Nittamchand Gupta 2 .Purushottamdas Gupta ...Defendants

To,
1. Nittamchand Gupta S/o.Matadin Gupta , R/o.H.No.22-5-177, Gulzar House, Hyderabad.
2 .Purushottamdas Gupta S/o.Matadin Gupta, R/o. H.No.22-5-177, Gulzar House,Hyderabad.

Take notice that the Plaintiff above named had filed the above suit for Perpetual Injunction against you in respect of the land bearing Sy.No.329 Acs.0-10gts , Sy.No.329/E admeasuring Acs. 0-10gts., and Sy.No.436 & 436/E admeasuring Acs.0-01.5 gts., total admeasuring Acs.0-21.5gts., situated at Medchal village and Mandal,Medchal-Malkajgiri District. The above suit is posted for your appearance on 19-10-2023. Both of you are therefore required to attend the Hon'ble court either in person or through your Advocate on the said date at 10.30.a.m. failing which the matter will be determined in your absence basing on the material available on record.

// By order of Court/ /
**Sd/- Sri.S.Kantha Reddy,**
**Sri.T.Venkatesh Goud,** Advocates.
H.No.1-7-578/ 2, Zamistanpur, Hyd-500020